06ATP27_06ATP27.qxd 31-12-2025 PM 11:13 Page 1



## పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ

గుత్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త


పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల లో బుధవారం పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా పట్టణంలోని 10, 24వార్డుల్లో లబ్ధిదారులకు పెన్షన్లను రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ చైర్మన్ వెంకటశివుడుయాదవ్, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ పరిధిలో 4420 మంది లబ్ధిదారులు ఉండగా, 95 శాతం పైగా పెన్షన్లు అందజేశారు. ప్రజానీకానికి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్ ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో విఆర్ఓ నాగరాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్‌పి పురుషోత్తం, సుధాకర్‌నాయుడు, పవన్‌కుమార్‌యాదవ్, బిజెపి నాయకులు తిమ్మారెడ్డి, బాలకృష్ణ, శ్రీనాథ్, సుంకన్న, ఓబుల్‌రాజు, రాహుల్, రామాంజి, ఆచారి, కృష్ణ, పాల్గొన్నారు.

## గంజాయి మత్తు శరీరాన్ని నిస్తేజ పరిచి జీవితాలను నాశనం చేస్తుంది

- భావిభారత పౌరులను గంజాయి మహమ్మారి నుంచి కాపాడుదాం
- యుటీఎఫ్ కరపత్రాల విడుదలలో యుపీఎస్ సీఐ బి.మహానంది

ఉరవకొండ, డిసెంబరు 31 ప్రభాతవార్త


యుటీఎఫ్ కరపత్రాల విడుదలలో యుపీఎస్ సీఐ బి.మహానంది

గంజాయి మత్తు శరీరాన్ని నిస్తేజపరిచి జీవితాలను నాశనం చేస్తుందని ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఏపీ యుటీఎఫ్) భావిభారత పౌరులను గంజాయి మహమ్మారి నుంచి కాపాడుకుందాం అంటూ ముద్రించిన కరపత్రాలను బుధవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో యుటీఎఫ్ ఉరవకొండ జోన్ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐ బి.మహానంది మాట్లాడుతూ గంజాయి వల్ల కలిగే మత్తు మనిషిలో మంచి, చెడు అనే విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయేలా చేసి అసాంఘిక కార్యకలాపాలకు ప్రేరేపించి యువతను సంఘ విద్రోహులుగా మార్చేస్తుందన్నారు. గంజాయివల్ల కలిగే దు ష్ప్రభావాలను పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులకు తెలియజేసి చైతన్యపరా చ్చాలన్నారు. గంజాయి ఎక్కడైనా సాగవుతున్నా, ఎవరైనా విక్రయిస్తున్నా సామాజిక బాధ్యతగా ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఆర్.రామప్పచౌదరి మాట్లాడుతూ గంజాయి ప్రభావం రాష్ట్రంలో రోజురోజుకు పెరగడమే కాకుండా ఆనందంగా గడుపుతున్న కుటుంబాల్లో కల్లోలాలు సృష్టిస్తోందన్నారు. ఎంతో మంది యువకుల జీవితాలలో చీకటి నింపుతోందని, కరోనా మహమ్మారి వారం రోజుల్లో మనిషిని చంపేస్తే గంజాయి మహమ్మారి చచ్చిందాకా నరకాన్ని చుపుతూ చంపేస్తోందన్నారు. గతంలో చాటుగా సాగిన గంజాయి ప్రయాణం నేడు రోడ్లమీద వీరవిహారం చేస్తూ అభ్యం, శుభం తెలియని పిల్లల్ని సైతం బలి తీసుకుంటోందన్నారు. గంజాయి మాఫియా తమకు అడ్డొచ్చిన వారిని భౌతికంగా దాడులు చేయడమేకాక ప్రాణాలను సైతం తీసే సంఘటనలు చోటు చేసుకొంటున్నాయన్నారు. గతంలో సిగరెట్ రూపంలో మాత్రమే ఉంటే నేడు చాక్లెట్, ఫెవికిక్ రూపంలో పాఠశాలలు, కళాశాలల దగ్గర దొరకడం అత్యంత ఆందోళన కలిగిస్తోందన్నారు. గంజాయి ముఠాలకు ముఖ్యంగా విద్యార్థులు టార్గెట్ అవుతుండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. గంజాయిను నిర్మూలించడానికి ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శేఖర్, మండల నాయకులు రఘు, లక్ష్మినారాయణ, ఉమాపతి, ప్రసన్నకుమార్, బండయ్య, నాగరాజు, శ్రీనివాసగుప్త, జయరాములు, శ్రీధర్, శివ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తతో సంపద దయారీ కేంద్రాలు ఉపయోగకరంగా మారాలి

రామగిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త


చెత్తతో సంపద దయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపిడిఓ

మండలంలో ఉపాధిహామీ పథకం నిధులతో తయారు చేసిన చెత్తతో తయారైన సంపద కేంద్రాలు ఉపయోగకరంగా మారాలని డిప్యూటీ ఎంపిడిఓలు ప్రవీణ్‌బాబు, సుబ్రహ్మణ్యం తెలిపారు. పేరూరు, కొండాపురం, ఎంసిపల్లి పంచాయితీ కేంద్రాలలో చెత్తతో సంపద తయారీ కేంద్రాలను బుధవారం వారు పరిశీలించారు. అక్కడ వర్మీకంపోస్టు ఎరువులను ఎలా తయారు చేయవచ్చని పంచాయితీ కార్యదర్శి, గ్రీన్ అంబాసిడర్లతో కలిసి మాట్లాడారు. అంతేకాకుండా గ్రామాలలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత గురించి సూచనలు చేశారు. ఎక్కడా సమస్యలు ఉత్పన్నం కాకుండా తడి-పొడి చెత్తను వేరుచేయడం వాటిని ఏ విధంగా ఉపయోగించాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుధాకర్, పంచాయితీ కార్యదర్శులు సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలవారగనే వృద్ధులకు ఇంటింటికీ పెన్షన్

- పెన్షన్ పంపిణీ చేసిన మార్కెట్‌యార్డు డైరెక్టర్, ఎంపిడిఓ

అగళి, డిసెంబర్ 31 ప్రభాతవార్త


పెన్షన్లు పంపిణీ చేస్తున్న మార్కెట్‌యార్డు డైరెక్టర్

వృద్ధులకు, దివ్యాంగులకు ఒంటరి మహిళలకు ప్రతి నెలా ఒకటో తేదిన పంపిణీ చేయాలి కానీ, ఈ నెల 31వ తేదినే ప్రభుత్వం ఒక్క రోజు ముందుగా పెన్షన్ పంపిణీకి శ్రీకారం చుట్టింది. మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, అగళి ఎస్సీ కాలనీ ఈడిగ వీధిలకు వెళ్లి ఇళ్ల వద్దకు వెళ్లి సచివాలయ ఉద్యోగులతో కలిసి పెన్షన్ పంపిణీ చేశారు. అదే విధంగా ఎంపిడిఓ గంగాధర్ రామణపల్లిలో దివ్యాంగుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వృద్ధులకు, దివ్యాంగులకు కష్టాలు తగ్గాయని, గతంలో అయితే ఒక నెల పెన్షన్ తీసుకోకుంటే అది ఆ నెలలో పోయినట్లే చంద్రబాబు నాయుడు వచ్చిన తర్వాత ఒకటి కాదుకదా రెండు నెలలు తీసుకోకున్నా మూడో నెలలో కూడా తీసుకునే వెసులుబాటును కల్పించింది, ఇది ఎంతో శుభ పరిణామం అన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో శాంతిహోమాలు

ధర్మవరంటౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త


శ్రీనివాసనగర్‌లో వెంకటేశ్వరస్వామి ఆలయంలో హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

వైకుంఠ ఏకాదశి పర్వదినం అనంతరం పట్టణంలోని శ్రీనివాస నగర్ లోని వెంకటేశ్వర ఆలయంలో బుధవారం అర్చకులు శాంతిహోమాలు నిర్వహించారు. ముందుగా వెంకటేశ్వరస్వామిని అర్చకులు రాజేశ్ వివిద రకాల పూలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, కలశోదక మార్జన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సేవలే సమాజంలో గుర్తింపుని తెస్తాయి

వజ్రకరూర్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

ప్రజలకు అందించిన సేవలే ఉద్యోగులకు సమాజంలో గుర్తింపుని తెస్తాయని పంచాయతీరాజ్ మండల ఇంజనీర్ మణీ భూషణ్ తెలిపారు. బుధవారం ఆయన పదవీ విరమణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఆప్తులు, ఆత్మీయులు, అధికారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ 33 సంవత్సరాలుగా పంచాయతీరాజ్ శాఖ లో విధులు నిర్వహిస్తు సౌమ్యుడుగా పేరు తెచ్చుకున్నారన్నారు. గ్రామాలలో రహదారులు నిర్మించేటప్పుడుఎంతో క్లిష్టమైన సమస్యలను సైతం చాకచక్యంగా పరిష్కరిస్తూ పనులను పూర్తి చేసేవారన్నారు. వివాద రహితుడిగా వింటూ అడిగిన వారికి సైతం వారికి సహకారం అందించి మంచి పేరు తెచ్చుకున్నాడనంటూ ఆయన చేసిన సహాయాలను కొన్నింటిని సభ వేదికపై తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులు ప్రసంగిస్తున్నప్పుడు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం ఏ.ఈ మణిభూషణ్ దంపతులను శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, మండల నాయకులు దస్తగిరి, మాజీ ఎంపీటీసీ నాగన్న, నాయకులు శ్రీరాములు, ఆప్తులు, అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుకలకు తరలిరండి

సీనియర్ నాయకుడు గాలి దానేగౌడ్

అమరాపురం డిసెంబర్ 31 ప్రభాతవార్త


వక్కలిగ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అనంతరాజు దృశ్యం

మడకశిర నియోజకవర్గం వక్కలిగ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులు రోళ్ళ జడ్పిటిసి బి. అనంతరాజు జన్మదిన వేడుకలకు అభిమానులు, వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో రొల్ల మండల కేంద్రంనకు భారీ స్థాయిలో తరలిరావాలని అమరాపురం వైకాపానాయకుడు గాలి దానేగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోళ్ళ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో విశేష పూజలు, అనంతరం అభిమానుల నడుమ కేక్ కటింగ్ నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అమరా పురం మండల కేంద్రంలో శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో వాక్కలిగ సేవా సమితి ఆధ్వర్యంలో అనంతరాజు జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆయన అభిమానులు అత్యధిక సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## ఎల్వీ ప్రసాద్ కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు భవనాల పరిశీలన

గుడిబండ డిసెంబర్ 31 ప్రభాతవార్త


భవనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి అవసరమైన భవనాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు,మాజీ ఎంపిటిసి శశిధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ సిడబ్ల్యూసి మెంబర్ మాజీ మంత్రి రఘువీరారెడ్డి చొరవతో గుడిబండ లో ఎల్వీ ప్రసాద్ కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించేందుకు ఎల్వి ప్రసాద్ సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించామని తెలిపారు. అలాగే కంటి ఆసుపత్రికి అవసరమైన భవనాన్ని మాజీ ఎంపీటీసీ శశిధర్ అందించారని కావున శశిధర్ తల్లిదండ్రుల పేర్లలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వల్ల మండల పరిసర ప్రాంతాల ప్రజలకు కంటి చికిత్స సేవలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు.

## చిగిచెర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది..

ధర్మవరం రూరల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త


పొలంబడి నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామంలో ధర్మవరం సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మనాయక్ మండల వ్యవసాయ అధికారి ముస్తఫా రైతు నరేష్ రెడ్డి సాగు చేసిన వేరుశనగ పంట పొలాన్ని సందర్శించడం జరిగింది. పంట పూత దశలో ఉన్నది కావున ఎకరాకు నాలుగు బస్తాలు చొప్పున జిప్సం వేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. గింజ నాణ్యత మరియు నూనె శాతం వృద్ధికి తోడ్పడుతుంది. మచ్చ తెగులు నివారణకు కార్బెండజం మ్యాన్కోజెబ్ ( సాఫ్) లీటరూ నీటికి రెండు గ్రాములు చొప్పున కలుపుకొని పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. వేరుశనగ పంటలో అధిక దిగుబడి కోసం యాజమాన్య పద్ధతులు సూచించడం జరిగింది. రైతు సేవ కేంద్రం నందు యూరియా అందుబాటులో ఉన్నదని పంట సాగు చేసిన రైతులు అవసరమైన మేర వినియోగించుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. అధిక యూరియా వాడటం వల్ల జరిగే నష్టాలను రైతులకు వివరించడం జరిగింది. రబి సీజన్ సంబంధించిన పంట నమోదు వేగవంతం చేయవలసిందిగా గ్రామ ఉద్యాన సహాయకురాలు శిరీష మరియు ఎం.పీ. ఈ.ఓ మీనా లను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాఘవరెడ్డి పార్థ రెడ్డి ,రైతులు పాల్గొనడం జరిగింది.

## నేడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలోఅందుల క్రికెట్ కెప్టెన్ కు సన్మానం

అమరాపురం డిసెంబర్ 31 ప్రభాతవార్త

అమరాపురం మండలం తంబాలహట్టి గ్రామానికి చెందిన భారత అందుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపికను, నీలకంఠాపురం దేవస్థానముల కమిటీ చైర్మన్, సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమాన్ని గురువారం నీలకంఠాపురంలో ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కరిదాసన హట్టి దేవరాజ్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిఏడాదిజరిగే నూతన సంవత్సర వేడుకలను కూడా నీలకంఠాపురంలో ఏర్పాటు చేసినట్లు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రఘువీరారెడ్డి అభిమానులు అత్యధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రైతులకు ఉపయోగపడేలా ఉపాధి పనులు కల్పించండి

సామాజిక తనిఖీ బహిరంగసభలో అధికారులను కోరిన ఎంపీపీ

రూ.41,110లు రికవరీకి ఆదేశం, రూ.30వేలు జరిమానా

ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వని అధికారులు


బహిరంగసభలో పాల్గొన్న అధికారులు, ఎంపీపీ బగ్గిరి త్రివేణి

బత్తలపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త


బహిరంగ వేదికలో పోటమర్రి పంచాయతీలో పనులను విచారిస్తున్న అదికారులు

రైతులకు ఉపయోగపడేలా ఉపాధి హామీ పనులను కల్పించాలని బత్తలపల్లి మండల పరిషత్తు అధ్యక్షురాలు బగ్గిరి త్రివేణి అధికారులను కోరారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షతన ఉపాధిహామీ పథకంలో ఏప్రిల్ 3024 నుంచి మార్చి 2025 వరకు మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులపైన సామాజిక తనిఖీ బహిరంగసభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథులుగా ప్రిసైడింగ్ ఆఫీసర్ శకుంతల, ఏపీడీ వెంకటాచలపతి, శివారెడ్డి హాజరై విచారణ చేపట్టడం జరిగింది. 202425వ ఆర్థిక సంవత్సరంలో రూ.10.12కోట్లతో 770 పనులు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ఈ పనులలో ఎక్కువగా ఇంకుడు గుంతలు, కాలువ పనులు, సీసీ రోడ్లు, పశువుల షెడ్లు, పండ్ల మొక్కలు, పాఠం ఫలర్స్, బౌండరీ ట్రెంట్లు, స్టాగల్ ట్రెంచ్ తదితర పనులు చేపట్టారు. ఈ పనులపై గత నెల 24 నుంచి ఈ నెల 24వ తేదీ వరకు గ్రామాలలో సోషల్ అడిట్ సిబ్బంది పనులను పరిశీలించి. గ్రామసభలను నిర్వహించారు. ఈ వేదికలో గ్రామసభలు, సామాజిక తనిఖీలలో వెల్లడైన విషయాలను పంచాయతీల వారీగా చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సరంలో దంపెట్లలో రూ.5.577లు, సంగాలలో రూ. 2,000లు, ఓబుళాపురంలో రూ.3,000, సంజీవపురంలో రూ.5,633, పోట్లమర్రి లో రూ.1.82లు, ముస్టూరులో రూ.886లు, డి.చెర్లోపల్లిలో రూ.5,000లు, మాల్యవంతం లో రూ.5,000లు, తంబాపురంలో రూ.7.730లు. గరిశలపల్లిలో రూ.7.207లు, నల్లబోయనపల్లిలో రూ. 14,145 లు, అపరా చెరువులో రూ 9,6000లు, బత్తలపల్లిలో రూ. 4.000లు మొత్తం రూ.71,110లు ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయిందని దీనిని రికవరీ చేయాలని ఆదేశించారు. వీటిలో రూ.41,110లు రికవరీగానూ, రూ.30,000లు పెనాల్టీగా ఉపాధిహామీ పథకం సిబ్బందికి విధించి రికవరీకి ఆదేశించారు. ఈ తనిఖీలలో ఎక్కువగా పనులను గుర్తించే వివరాలు తెలుపు బండలను ఏర్పాటు చేయలేదని, మొక్కలు ఎండిపోవడం వంటి ఫిర్యాదులు సభ దృష్టికి వచ్చాయి. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి సిబ్బంది క్షేత్రస్థాయిలో తిరుగుతూ పనులు సక్రమంగాజరిగేలా, కూలీలకు తగినకూలిపడేలా పనులు కల్పించాలని ఆదేశించారు. ఈ సభకు ప్రజా ప్రతినిదులను ఆహ్వానించలేదని సర్పంచులుమండిపడ్డారు.మండలంలో ఎక్కువమంది వైఎస్సార్సీపీ తరపున సర్పంచులు ఉండడంతో కూటమినాయకుల అండతో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులు వారినిఆహ్వానించలేదని తెలుస్తోంది.సర్పంచులకు, ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వలేదని పలువురుసర్పంచులు, ఎంపీటీసీసభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా కూటమినాయకులు మాత్రం ప్రజా ప్రతినిధులు కాకపోయినా వేదికను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహనాయుడు. ఎస్ఆర్పి భాస్కర్, ఎపిఎం లోకేష్రెడ్డి, అసిస్టెంట్ దీపిక, నాగేశ్వరరావు, డిఆర్పిలు నాగేంద్రప్రసాద్. రాంతులసి, రవి, వైఎస్సార్సీపీ మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపురెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, సుబ్బరాయుడు, సురేంద్రనాయుడు, సర్పంచు చిన్నముసలప్ప, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అధికారులు వారినిఆహ్వానించలేదని తెలుస్తోంది. సర్పంచులకు, ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వలేదని పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులుతెలిపారు. ఇదిలాఉండగాకూటమినాయకులుమాత్రం ప్రజా ప్రతినిధులు కాకపోయినా వేదికను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహనాయుడు, ఎస్ఆర్పే భాస్కర్, ఎస్టీఎం లోకేష్రెడ్డి, ఆసిస్టెంట్ డీపీఓ నాగేశ్వరరావు, డిఆర్పీలు నాగేంద్రప్రసాద్, రాంతులసి, రవి, వైఎస్సార్సీపీ మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, సుబ్బరాయుడు, సురేంద్రనాయుడు, సర్పంచు చిన్న ముసలప్ప, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ నాగార్జున, టెక్నికల్, పీల్డ్ అసిస్టెంట్లు, సామాజిక తనిఖీ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు విధులు బహిష్కరణ

గుంతకల్లు, డిసెంబర్ 31 ప్రభాతవార్త


నిరసన కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించారు. కర్నూలు జిల్లా పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ పత్తికొండ న్యాయవాదులు చేపట్టిన ధర్నాకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్ష, కార్యదర్శులు బి.జయరాం, బి.రమేష్ మాట్లాడుతూ పత్తికొండ కోర్టులో లొంగిపోయిన నిందితుడి పట్ల దౌర్జన్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాలు చేస్తున్నా ఉన్నతాధికారులు మాత్రం చిప్పగిరి, పత్తికొండ ఎస్ఐలపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు తిమ్మప్ప, సీనియర్ న్యాయవాదులు లక్ష్మన్న, రవిశంకర్, చెన్నకేశవులు, భాస్కర్‌గౌడ్, తిమ్మారెడ్డి, బడే సాబ్, ధనంజయ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్ ఒన్ యాప్ ద్వారా జనరల్ టికెట్ బుకింగ్ 3 శాతం డిస్కౌంట్ ప్రతిపాదన..

గుంతకల్ రైల్వే, డిసెంబర్ 31 ప్రభాత వార్త



భారత ప్రభుత్వం రైల్వే మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్టేషన్) రైల్వే బోర్డు రైల్ ఒన్ యాప్ ద్వారా అనారక్షిత జనరల్ టికెట్ బుకింగ్ సమయంలో 3ప్రయోజనం కల్పించింది. రైలులో ప్రయాణానికి డిజిటల్ బుకింగ్‌ను మరింత ప్రోత్సహించేందుకు రైల్ ఒన్ యాప్‌లో అన్ని డిజిటల్ చెల్లింపు విధానాల ద్వారా అనారక్షిత టికెట్లు బుక్ చేసినప్పుడు 3 శాతం డిస్కౌంట్ ఇవ్వాలని నిర్ణయించబడింది. 3 డిస్కౌంట్ ప్రతిపాదన 14.01.2026నుండి 14.07.2026వరకు అమల్లో ఉంటుంది. ఈ సౌకర్యం రైల్ ఒన్ యాప్‌లో అనారక్షిత టికెట్ల బుకింగ్ మరియు డిజిటల్ చెల్లింపులకు వర్తిస్తుంది రైల్ ఒన్ యాప్‌లో రైల్ ఒన్ వాలెట్ ద్వారా అనారక్షిత టికెట్ బుక్ చేసిన సందర్భంలో ప్రస్తుతం అమలులో ఉన్న 3బోనస్‌ను క్యాష్‌బ్యాక్ రూపంలో ఇవ్వడం కొనసాగుతుంది. ఈ ప్రతిపాదనపై మరింత పరిశీలన కోసం అవసరమైన మేరకు యాప్ లో అమలుకు రైల్వే బోర్డు మార్పులు చేయవచ్చును.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన జెసి

పుట్టపర్తి (కల్చరల్), డిసెంబర్ 31, ప్రభాతవార్త


లబ్ధిదారునికి పింఛను పంపిణీ చేస్తున్న జెసి

పుట్టపర్తి మండలం కప్పల బండ గ్రామంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఇంటి వద్దనే స్వయంగా పింఛను పంపిణీ చేశారు. బుధవారం గ్రామంలోని దివ్యాంగుడు రాఘవయ్య నాయుడు ఇంటి వద్దకు వెళ్లి రూ.15వేలు పింఛను నగదును స్వయంగా లబ్ధిదారుకు అందజేశారు. ఈ సందర్భంగా పింఛను సక్రమంగా అందుతుందా లేదా, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పింఛను పంపిణీ నిమిత్తం వచ్చిన వారి ప్రవర్తన ఎలా ఉంది, గౌరవంగా మాట్లాడుతున్నారా అని లబ్ధిదారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒక్కరోజు ముందుగానే 31వ తేదీననే ఉదయం పింఛన్లను అందజేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మరియు అధికారులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో ఎన్ని పింఛన్లు ఉన్నాయి, ఇప్పటివరకు ఎంతమందికి పంపిణీ చేశారు.. అన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని మొత్తం నూరు శాతం పింఛన్లను పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలపై తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డిఆర్డిఏ పిడి నరసయ్య, తాసిల్దారు కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యున్నతికి ఇదే స్ఫూర్తితో పని చేయాలి

మండల యూనిట్ ఇన్చార్జ్ మీసేవ వెంకటేష్

రొళ్ల డిసెంబర్ 31 ప్రభాతవార్త:


ప్రతిభ అవార్డును అందుకున్న వెంకటేష్

టిడిపి అభ్యున్నతి కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తల ను పార్టీ గుర్తించి తగిన గౌరవం ఇస్తుందని రొళ్ల మండల టిడిపి యూనిట్ ఇంచార్జ్ మీసేవ వెంకటేష్ అన్నారు. పార్టీ విజయం కోసం, బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసిన కార్యకర్తల కష్టానికి ఫలితంగా పార్టీ అధిష్టానం గుర్తిస్తుంది అనడంలో సందేహం లేదన్నారు. ఇటీవల మడకశిర టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి చేతుల మీదుగా ఐదు మండలాలలో చురుకుగా పార్టీ కోసం చేసిన కార్యకర్తలకు గుర్తింపు అవార్డు అందజేశారు. అందులో భాగంగా మండల యూనిట్ ఇన్చార్జ్ వెంకటేష్ పార్టీ ప్రతిభా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి బలం, బలగం కార్యకర్తలే అని గుర్తించిన సీఎం చంద్ర బాబుకు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికి స్థానిక మండల కన్వీనర్ ఈరన్నకు, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డికి మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. గతంలో ఎన్నడూలేని విధం గా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. టిడిపి కార్యకర్తలు ఇదేస్ఫూర్తితో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ పట్ల ఆకర్షితుల య్యే విధంగా కృషి చేయాలనీ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

లబ్ధిదారుల్లో వెల్లి వెరిసిన ఆనందం టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు

పెనుకొండ డిసెంబర్ 31 (ప్రభాతవార్త)


పెన్షన్లు పంపిణీ చేస్తున్న పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీరాములు


నాల్గవ వార్డులో పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లు విరుస్తోందనీ పెనుకొండ టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు తెలిపారు. మంత్రి సవిత ఆదేశాల మేరకు పెనుకొండ మండల వ్యాప్తంగా బుధవారం ఉదయం నుండే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సచివాలయ ఉద్యోగులు టిడిపినాయకులు పాల్గొని పంపిణీచేశారు. పెనుకొండ పట్టణం లోనీ తొమ్మిదవ వార్డు బిటిఆర్ కాలనీలో టిడిపి పట్టణఅధ్యక్షులు శ్రీరాములు సచివాలయ ఉద్యోగులు పెన్షన్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా శ్రీరాముల తో పెన్షన్ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. 1వ వార్డు ఇస్లాపురంలో వార్డ్ కౌన్సిలర్ గీతహనుమంతు, టిడిపి నాయకులు హనుమన్న తదితరులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీచేశారు, నాలుగవ వార్డు నాగలకట్ట, కొత్తపేట ఏరియాలలో టిడిపి నాయకులు సాయిప్రసాద్, మాజీ మండల కన్వీనర్ పాలడుగు చంద్ర, బండలనూర్ ,సౌకత్ తదితరులు పెన్షన్ పంపిణీ చేశారు,ఆల్విన్‌కాలనీ ఏరియాలో వార్డుఇంచార్జ్ రామలింగ,టిడిపి నాయకులు రఘువీర చౌదరి తదితరులు పెన్షన్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలోని అన్ని వార్డులలో పెన్షన్లు పంపిణీ చేశారు. రూరల్ మండలం ప్రతి గ్రామంలోనూ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు ఎస్ ఐసాయికుమార్

బ్రహ్మ సముద్రం డిసెంబర్ 31 ప్రభాతవార్త


ఎస్సై సాయికుమార్

బ్రహ్మసముద్రం మండల వ్యాప్తంగా న్యూ ఇయర్వేడుకల పేరుతో హద్దులు మీరితే కఠినచర్యలుతప్పవు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ గారి ఆదేశాల మేరకు ఈ దినము నుంచి న్యూ ఇయర్ వరకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే ఫైన్ ₹10,000/తో అమలు పరుస్తున్నామని, న్యూ ఇయర్ అంటూ రోడ్లపై కొచ్చి, మద్యంసేవించడం,ద్విచక్ర వాహనాలు సైలెన్సర్స్ తీసి ఎక్కువ శబ్దంతో తిప్పడం, బహిరంగంగా మద్యం సేవించి, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠినచర్యలు తప్పవని పోలీస్ నిబంధనలను ప్రజలు తూచా తప్పక పాటించాలని, డిసెంబర్ 31 తేదీన సాయంకాలం 5:00 గంటల నుండి జనవరి 2 వ తారీఖు ఉదయం 6:00 గంటల వరకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ అమలు పరుస్తున్నారు, మద్యం సేవించి రోడ్లపై వాహనాలతో యువకులు తిరుగుతూ కనిపిస్తే కేసులు పెట్టి వాహనాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరుగుతుంది అని న్యూ ఇయర్ పేరుతో హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవు.

## ఉరవకొండలో ఘనంగా ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవం

**-భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు**

ఉరవకొండ, డిసెంబరు 31 ప్రభాతవార్త



భగత్‌సింగ్ చిత్రపటంవద్ద నివాళులలర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) 56వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో విద్యార్థి సమాఖ్య నాయకులు ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చి త్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ అధ్యయనం, పోరాటం నినాదంతో 1970లో కేరళ రాజధాని తిరువనంతపురంలో ఆవిర్భవించిన ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎన్నో రాజీలేని పోరాటాలు నిర్వహించి విద్యారంగంలో అనేక మార్పులకు కారణమైందన్నారు. విద్యారంగంలో ఒంటెద్దు పోకడలను నిరసిస్తూ ప్రభుత్వ విద్య పరిరక్షణకై, కాషయికరణకు వ్యతిరేకంగా పోరాడుతోందన్నారు. రాబోవు రోజుల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సిద్ధార్థ, పోలేశ్వర్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌కు విరాళం అందజేత

గుత్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



విరాళం అందజేస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌కు బుధవారం వాల్మీకి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పిల్లేల్లి కృష్ణయ్య నగదు విరాళాన్ని అందజేశారు. ఆయన తండ్రి వెంకటేశ్వర్లు పదవ వర్ధంతిని పురస్కరించుకుని ఈ విరాళం అందచేశారు. ఆయన పేదల సౌకర్యార్థం చేసిన సేవను మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా అభినందించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ కార్యదర్శి భాస్కరస్వామి, మాజీ కమ్మ సేవా సంఘం అధ్యక్షుడు బోర్‌వెల్ నాగరాజు, మున్సిపల్ మేనేజర్ రాంబాబు, పాల్గొన్నారు.

## ఆయన విధి నిర్వహణ ప్రశంసనీయం



పదవీ విరమణ పొందిన టీచర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గుత్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు విద్యాబోధన చేసిన ఆయన విధి నిర్వహణ ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు. స్థానిక కోట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నబిసాహెబ్ బుధవారం పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుబహాన్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శాలువాలు, మాలమాలలతో సత్కరించి ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు, మల్లికార్జున, ఖాజా, తదితరులతో పాటు పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## యాజమాన్యం సత్వరమే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- రెండవ రోజు కొనసాగిన ఏపీపీటీడీ ఎన్ఎంయూఏ నిరసన**



ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఎన్ఎంయూఏ యూనియన్ సభ్యులు

ఉరవకొండ, డిసెంబరు 30 ప్రభాతవార్త

యాజమాన్యం ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిమాండ్ చేసింది. కడప జోన్ పరిధిలో సిబ్బంది సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్య ధోరణిను అవలంభిస్తోందంటూ ఎన్ఎంయూఏ చేపట్టిన నిరసన కార్యక్రమం బుధవారం రెండవ రోజు కొనసాగింది. ఉద్యోగులు వరుసగా రెండవరోజూ ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులకుహాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ డిపో సె క్రెటరీ ఎం.నారాయణస్వామి మాట్లాడుతూ కడప జోన్ పరిధిలోని సిబ్బంది అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా వాటిని పరిష్కరించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తూ ఉద్యోగుల్లో అభద్రతా భావం కల్పిస్తోందన్నారు. ఈక్రమంలోనే జోనల్ కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. యాజమాన్యం తమ 32 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా జే కే పాఠశాల 7వ వార్షికోత్సవ వేడుకలు

**విచ్చేసిన వివిధ పార్టీల ముఖ్య నాయకులు**

అమరాపురం డిసెంబర్ 31 ప్రభాతవార్త



పాఠశాల వార్షికోత్సవ వేడుకలు దృశ్యం

మండల కేంద్రంలోని జెకె ఇంగ్లీష్ మీడియం పాఠశాల 7వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం రాత్రి పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ సుమయ, ఖలీల్ లఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి టిడిపి ,వైకాపా ముఖ్య నాయకులతోపాటు కెనరా బ్యాంక్ మేనేజర్ సూర్య దేవా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాల వార్షికోత్స వేడుకలను ప్రారంభించారు. ముఖ్యంగా పాఠశాలలో విద్యార్థులు మంచి నడవడిక తో పాటు క్రమశిక్షణ మరియు సమాజంలో మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా అంతే ముఖ్యమని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మంచి స్ఫూర్తి వస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది. అదేవిధంగా వివిధ సన్నివేశాల్లో విద్యార్థులు కనబరిచిన ప్రతిభ చాలా చక్కగా ఉందని పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ముఖ్య నాయకులు మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమానాలను పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రధానం ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు నాయకులు మహబూబ్ ఖాన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక సంఖ్యలోపాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్న కూటమి ప్రభుత్వం

**-ఉరవకొండ క్లాక్ టవర్ కూడలిలో ఏఐఎస్ఎఫ్ నిరసన**

**-ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపై రౌడీషీట్ల ఎత్తివేతకు డిమాండ్**

ఉరవకొండ, డిసెంబరు 31 ప్రభాతవార్త



ఉరవకొండ క్లాక్‌టవర్ కూడళిలో నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

విద్యారంగ సమస్యల పరిష్కారాకై పోరాడుతున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుల గొంతులను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అణచివేస్తోందని ఏఐఎస్ఎఫ్ నాయకులు రఘు, సంతోష్, భరత్ మండిపడ్డారు. విశాఖపట్టణంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపై ప్రభుత్వం రౌడీషీట్లు తెరవడాన్ని నిరసిస్తూ బుధవారం ఉరవకొండ పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ కూడలిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోరాటంచేస్తున్న ఐదుగురు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపైన ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులను ప్రభుత్వం రౌడీషీట్లు తెరిచిందన్నారు. విద్యార్థి యువజనసమాఖ్యల నాయకత్వం 2సంవత్సరాలక్రితం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జైజూస్ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆందోళన చేయగా నాయకులపై అప్పటి ప్రభుత్వం కేసు పెట్టగా నేడు రెండు సంవత్సరాల తరువాత పాత కేసుల తోడి రౌడీషీట్లు తెరిచారని వాపోయారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాత కేసులను తొలగిస్తామని అనేక సభలు, సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారాలోకేష్ ఎన్నికలసమయంలో విద్యార్థి యువజనసంఘాలు, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలను హామీ ఇచ్చారని అయితే నేడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారన్నారు. తాము ఏమి చేసినా ప్రశి ్నంచేవారు ఉండకూడని రెడ్ బుక్ రాజ్యాంగానికి అనుణంగా పాలన అందిస్తున్నారని మండిపడ్డారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించి రౌడీ షీట్లను వెంటనే ఎత్తివేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన నూతన సంవత్సర ప్రారంభ వేడుకలు

**-2025కు వీడ్కోలు, 2026కు ఘన స్వాగతం**

**-కేక్‌లు కట్‌చేసి శుభాకాంక్షలు చెప్పుకున్న ప్రజలు**

**-అర్ధరాత్రి తరువాత పట్టణంలో సంబరాలు**

ఉరవకొండ, డిసెంబరు 31 ప్రభాతవార్త




2026 నూతన సంవత్సర ఆరంభ వేడుకలు బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత అంబరాన్నంటాయి. గురువారం తెల్లవారుజాము వరకు నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని స్థానిక బస్టాండ్, క్లాక్‌టవర్ సర్కిల్, కవితా సర్కిల్, బైపాస్, ప్రధాన కూడళ్లతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ వేడుకలు కొనసాగాయి. బుధవారం సాయంత్రం నుండే నూతన సంవత్సరానికి వెల్‌కమ్ చెప్పడానికి ప్రజలు, ప్రధానంగా యువత వీధుల్లో యువత ద్విచక్రవాహనాల్లో కేరింతలు కొట్టారు. సరిగ్గా రాత్రి 12 గంటలు దాటగానే క్లాక్ టవర్ తదితర ప్రదేశాల్లో కేక్‌లు కట్‌చేసి, మిఠాయిలు పంచిపెట్టి హ్యాపీ న్యూ ఇయర్ అంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మొబైల్ ఫోన్‌ల ద్వారా ఎస్ఎంఎస్‌లు, ఎంఎంఎస్‌లు, ఫేస్‌బుక్, వాట్సాప్, ఎక్స్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలను బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు తెలుపుకున్నారు. కాగా అర్ధరాత్రి తరువాత మొబైల్ నెట్‌వర్క్‌లన్నీ కొంత బిజీ కావడంతో వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉండగా నూతన సంవత్సర వేడుకల్లో ఎక్కడా అపశృతులు చోటు చేసుకోకుండా యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో ప్రధాన కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.

## బేకరీల్లో తూకాల్లో మోసాలపై తూనికలు కొలతలశాఖ కొరడా..!

**-తనిఖీలు నిర్వహించి అపరాధ రుసం వసూళు చేసిన తూనికలు కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ వై.జి.శంకర్**

ఉరవకొండ, డిసెంబరు 31 ప్రభాతవార్త



బెంగళూరు బేకరిలో తనిఖీలు నిర్వహిస్తున్న తూనికలు కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ వై.జి.శంకర్

నూతన సంవత్సర ఆరంభాన్ని అడ్డుపెట్టుకొని కేకులు, ఇతరత్రా తినుబండారాల తూకాల్లో మోసాలకు పాల్పడుతున్న పలు బేకరీలపై తునికలు, కొలతలశాఖ కొరడా ఝులిపించింది. తూనికలు, కొలతలశాఖ గుంతకల్లు ఇన్‌స్పెక్టర్ వై.జి.శంకర్ బుధవారం ఉరవకొండ పట్టణంలోని పలు బేకరీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేకుల తూకాల్లో మోసాన్ని పసిగట్టి వాటి యజమానులపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుం వసూళు చేశారు. ఈ సందర్భంగా తూనికలు కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ వై.జి.శంకర్ మాట్లాడుతూ ప్రజల అమాయకత్వాన్ని, నూతన సంవత్సర ఆరంభంవేళ కొనగోళ్ల రద్దీను ఆసరాగా చేసుకొని కొందరు బేకరీల యజమానులు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. పట్టణంలోని బెంగళూరు, ఎస్ఎల్‌వీ, బసవేశ్వర బేకరీల్లో కేజీ కేక్‌కు 400 నుంచి 450 గ్రాముల వరకు తక్కువ తూకాలను గుర్తించి వాటి యజమానుల నుండి ఆన్‌లైన్ ద్వారా 41,000 రూపాయలు అపరాధ రుసుం వసూళు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా తక్కువ తూకాలు, కొలతలతో వినియోగదారులను మోసం చేయాలని చూస్తే లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## ఎస్ఐని కలిసిన టిడిపి నాయకులు

**- నూతన సంవత్సరం రోజు జాగ్రత్తలు పాటించాలని సూచించిన ఎస్ఐ**

రామగిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



నూతన ఎస్ఐను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు

మండలంలోని టిడిపి నాయకులు బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ప్రదీప్ రాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించారు. మండలంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి అసాంఘీక కార్యక్రమాలపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకలను ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సూచనలు ఇవ్వాలని టీడీపీ నాయకులకు ఎస్ఐ తెలిపారు. గ్రామాలలో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, డీజే వంటి వాటిని చేయరాదన్నారు. ప్రశాంత వాతావరణానికి సహకరించాలన్నారు.

## అయోధ్య బాలరాముని సన్నిధిలో మాజీ మంత్రి శంకరనారాయణ దంపతులు

పెనుకొండ డిసెంబర్ 31(ప్రభాతవార్త)



బాలరాముని సన్నిధిలో మాజీ మంత్రి శంకరనారాయణ దంపతులు.

అయోధ్య రామమందిరంలో బాలరామున్నీ మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ దంపతులు దంపతులు దర్శించుకున్నారు. మాజీమంత్రి శంకరనారాయణ దంపతులు చేస్తున్న తీర్థయాత్రలలో భాగంగా బుధవారం అయోధ్యలోని రామమందిరాన్ని సందర్శించి బాలరాముడుని దర్శించుకున్నారు. సర్వజనులు సుఖ సంతోషాలతో ఉండాలని అయోధ్య బాలరాముడిని ప్రార్థించినట్లు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

## అనాధికారిక పైప్‌లైన్లపై చర్యలు

**ఈఓఆర్డీ చంద్రమోళి పరిశీల**

కణేకల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

కణేకల్ మండలం బ్రహ్మసముద్రం గ్రామంలో అనాధికారికంగా పైప్‌లైన్లు వేస్తూ, గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేయకుండా పనులు నిర్వహిస్తున్న ఘటనపై కణేకల్ మండల పరిషత్ ఈఓఆర్డీ చంద్రమోళి స్పందించారు. అఖిల భారత యువజన సమాఖ్య నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. గ్రామ పాతూరు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా, ఎస్టిమేషన్ లేకుండా పైప్‌లైన్లు వేస్తూ ఇంటి మురికి నీటిని ఇతర ప్రాంతాలకు మళ్లించడం వల్ల స్థానికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు అధికారులకు తెలిపారు. ఈ విధమైన చర్యల వల్ల గ్రామంలో గొడవలు తలెత్తే పరిస్థితి ఏర్పడుతోందని, గతంలో కూడా ఇలాంటి సమస్యలు చోటుచేసుకున్నాయని వారు ప్రజలుఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ చంద్రమోళి మాట్లాడుతూ, ఎవరి ఇష్టానుసారం వారు గ్రామపంచాయతీ పరిధిలో తవ్వకాలు చేయడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. పైప్‌లైన్ పనులు ప్రభుత్వ, గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం మాత్రమే నిర్వహించాలన్నారు. ఏసమస్యఉన్నా ముందుగా గ్రామ సచివాలయ అధికారులను సంప్రదించి, ఎస్టిమేషన్ ఇంజనీర్ ద్వారా అంచనా వేయించుకుని, గ్రామంలోని ఇంటి యజమానుల సమ్మతితో పనులు చేపట్టాలనిసూచించారు. అనాధికారికంగా పనులు కొనసాగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పైప్‌లైన్ పనులకు సంబంధించి అవసరమైన ఎస్టిమేషన్ ఇంజనీర్లను తానే పంపిస్తానని, ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ చంద్రమోళి, గ్రామ సచివాలయ సిబ్బంది, ఏఐవైఎఫ్ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి వృత్తి మనసుకు తృప్తి ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి

రొళ్ల డిసెంబర్ 31 ప్రభాతవార్త:



పదవీ విరమణ పొందిన వారిని సన్మానించిన అంగన్వాడీ కార్యకర్తల దృశ్యం

అంగన్వాడి వృత్తి మనసుకు ఎంతో తిరుపతి కలిగిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో జీరిగే పల్లి కార్యకర్త జుంజమ్మ, బాజయ్యపాళ్యం హెల్పర్ కరియమ్మ, ఆవినకుంట హెల్పర్ జయమ్మ లుతమ 62 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సూపర్వైజర్ లీలావతి ఆధ్వర్యంలో పదవి విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడిలో చిన్నారులకు పూర్వ బాల్య దశలో విద్యాభ్యాసం అందించి,వారికి చేసిన సేవలు వారి జీవితానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. తమ శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎపిఎం తిప్పన్న పదవీవిరమణ కార్యక్రమం

**ముఖ్య అతిథిగా హాజరైన డిఆర్డీఏ పిడి నరసయ్య**

గుడిబండ డిసెంబర్ 31 ప్రభాతవార్త



ఎపిఎం తిప్పన్నను సన్మానిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఎపిఎంగా విధులు నిర్వహిస్తున్న తిప్పన్న బుధవారం పదవీ విరమణ చేసారు.ఈ సందర్భంగా ఎపిఎం తిప్పన్న ను వెలుగు కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్డిఏ పిడి నరసయ్య హాజరయ్యారు.ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ ఎపిఎం తిప్పన్న నియోజకవర్గంలో మహిళా సంఘాల అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. అలాగే ఆయన పదవీవిరమణ అనంతరం తన జీవితాన్ని సంతోషంగా గడిపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిపిఎం లు రామ్మోహన్, సత్యనారాయణ, అరుణకుమారి,రామిరెడ్డి, కెనరా బ్యాంకు మేనేజర్ మల్లయ్య,ఎపిఓ జగదీష్,ఎపిమాస్ గోపాల్ రాజ్,రొళ్ళ ఎపిఎం నాగరాజు, ఐదు మండలాల ఎపిఎంలు,సిసిలు,ఎఫ్పిఓ సిబ్బంది, యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త తిప్పేస్వామి భౌతిక కాయనికి నివాళులర్పించిన రఘువీరా

అమరాపురం డిసెంబర్ 31 ప్రభాతవార్త



కార్యకర్త భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న రఘువీరారెడ్డి దృశ్యం

మండల పరిధిలో హేమావతి గ్రామపంచాయతీ గునేహళ్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తిప్పేస్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక నాయకుల సమాచారం మేరకు మాజీమంత్రి,కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి సభ్యుడు రఘువీరారెడ్డి గునేహళ్లి గ్రామానికి విచ్చేసితిప్పేస్వామి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యంగా ఉండాలని పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. తిప్పేస్వామి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురుమూర్తి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిద్రగట్ట శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, గొల్ల మారనపల్లి శివన్న మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక రోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ



పెన్షన్ ను పంచుతున్న బేగార్లపల్లి రవి

మడకశిర డిసెంబర్ 31 ప్రభాతవార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు మడకశిర శాసన సభ్యులు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఎం.ఎస్. రాజు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి ల ఆదేశాల మేరకు మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లి గ్రామంలో ఒకరోజు ముందుగానే పట్టణ క్లస్టర్ కన్వీనర్ బేగార్లపల్లి రవి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిన్న మల్లప్ప, చిన్నప్ప, రాజు, రమేష్ లు మరియు తెలుగుదేశం నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరం రాకపై పింఛన్ల పంపిణీ



పింఛన్లను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు, అధికారులు

రామగిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

మండలంలో పింఛన్ లబ్ధిదారులకు కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టకనే బుధవారం పిపంఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. జనవరి 1వ తేది అధికారులు, లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదనే సీఎం చంద్రబాబునాయుడు ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చేపట్టాలని ఆదేశాలిచ్చారు. దీంతో మండలంలోని గ్రామ గ్రామాన ఉదయం నుంచే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని 4,875 పింఛన్లు ఉండగా మొదటి రోజు 4,493 పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు ఇంటి వద్దకు వెళ్లి సాయంత్రం వరకు పింఛన్లు పంపిణీ చేశారు. ఆయా గ్రామాలలో టిడిపి నాయకులు, అధికారులు పింఛన్ల పంపిణీ చేశారు.

## గ్రామసభల ద్వారా పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

బత్తలపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం. జరుగుతుందని బత్తలపల్లి తహసీల్దార్ స్వర్ణలత పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఖిఆమె విలేకర్లతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం నందు రీ సర్వే జరిగిన గ్రామాలకు సంబంధించి పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాలకు సంబంధించి అప్పరాచెరువు. చెన్నరాయపట్నం గ్రామాలకు జనవరి 6వ తేదీన. రాఘవంపల్లిలో 7వ తేదీన గ్రామసభలను నిర్వహించి బయోమెట్రిక్ ద్వారా పట్టాదారు పాసు పుస్తకములను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పంపిణీ చేయు సమయంలో సంబంధిత రైతులు వారి వద్ద గల పాత పాసు పుస్తకములతో పాటు ఆధారుకార్డు తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. కావున రైతులు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## నూతన సంవత్సరం కానుకగా ముందస్తుగా పింఛన్లు పంపిణీ

**పింఛన్ల పంపిణీలో పాల్గొన్న కాలవ భరత్**

గుమ్మఘట్ట డిసెంబర్ 31 ప్రభార్త వార్త



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తనయుడు కాలవ భరత్

రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ బుధవారం మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో ఎన్టీఆర్ పింఛన్లు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇంటి ముందు చేరుకొని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు నూతన సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని ఒకరోజు ముందే పింఛన్దారులకు పింఛన్ తీసుకుని అవకాశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవకాశం కల్పించారు ఈ సందర్భంగా పింఛన్లు దారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం యువనేత కాలవ భరత్ మండల కన్వీనర్ కాలువ సన్నన్న, మాజీ మండల కన్వీనర్ గిరి మల్లప్ప టిడిపి నాయకులు ఉస్మాన్ బేలోడు సంజీవ రాము కొండారెడ్డి వెంకటేష్ తిప్పేస్వామి జావీద్ రవి సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వదీపా సేవాసంఘం సేవలు అభినందనీయం




నేత్రదానం చేసిన కుటుంబసభ్యులను సన్మానిస్తున్న ఆర్టీఓ మహేశ్

ధర్మవరంటౌన్, డిసెంబరు31 ప్రభాతవార్త

విశ్వదీపా సేవా సంఘం సేవలు అభినం దనీయమని ధర్మవరం ఆర్డీఓ మహేశ్ కొనియాడారు. పట్టణంలోని శాంతినగర్ లో విశ్వదీపా సేవా సంఘం 13వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఆర్డీఓ చేతులమీదుగా కేక్ కట్చేసి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విశ్వదీపా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. నేత్రదానం చేయిస్తే వాటి వల్ల మరో తరం వారికి మనం ఆదర్శప్రాయులమై ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన వారవుతారన్నారు.అనంతరం నేత్రదాతల కుటుంబసభ్యులను ఆర్డీఓ సత్కరించారు. అనంతరం నూతన ఎంపిక చేసిన విశ్వదీపాసేవాసంఘం కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్య క్రమంలో విశ్వదీపాసేవాసంఘం పౌండర్ కోళ్లమొరం చంద్రశేఖర్రెడ్డి, అధ్యక్షుడు గాజుల సురేశ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్రెడ్డి, కార్యదర్శి జూజూరు రఘు, ఉప కార్యదర్శి ప్రభాకర్రెడ్డి, కోశాదికారిగా ఆదినారాయణ, పీఆర్ఓ ఖమ్మం మాదవ, సభ్యులు మధునాయుడు, వెంకటేశ్ కేశవరెడ్డి, ఓబులయ్య, అక్కులప్ప, మనోహర, ధనుంజరు, నాగవెంకటరమణ, నాగేశం పాల్గొన్నారు.

